షౌకత్‌అలీకి జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారి అవార్డు

జవహర్‌నగర్, జులై 11: జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారిగా షౌకత్‌అలీ అవార్డు అందుకున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్, డీఎంహెచ్‌వో డాక్టర్ రఘునాథస్వామి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా షౌకత్‌అలీ మాట్లాడుతూ జవహర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు, ఆరోగ్యకర వాతావరణం కల్పిస్తున్నామన్నారు. జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారిగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంసీఏ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఎంసీఏ మెయిన్, బ్యాక్‌లాగ్, దూరవిద్య ఎంసీఏ రెండో సెమిస్టర్ మెయిన్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు.విద్యార్థులు తమ మెమోలను మూడు వారాల తరువాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈనెల 17లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 19వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబుపత్రాల నకలు పొందగోరు వారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 17లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజల అవసరాల మేరకు రైల్వేల అభివృద్ధి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- రైల్వే అధికారులతో కలిసి పలు స్టేషన్లలో పనుల పరిశీలన

మేడ్చల్, జూలై 11 : ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం రైల్వేలను అభివృద్ధి చేస్తున్నదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఆయన మేడ్చల్ రైల్వేస్టేషన్, ఆర్‌యూబీ పనులను రైల్వే ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వేస్టేషన్లలో విమానాశ్రయాలను తలపించేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో రూ. 32 కోట్లతోనూ, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి, బొల్లారం, అల్వాల్, అమ్ముగూడ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానికులు కోరుతున్నట్లు మెట్రోరైలు మాదిరిగా ఎంఎంటీఎస్ స్టేషన్లను దగ్గరగా ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని రైల్వేస్టేషన్లు, ఆర్‌యూబీలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ప్రజల నుంచి వచ్చి ప్రతిపాదనలు ఢిల్లీకి తీసుకుపోయి తొందరలో పరిష్కారిస్తామన్నారు. పలు స్టేషన్ల వద్ద ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని అండర్ పాస్‌లను అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వే సీపీఎం జీఎస్ ఏకే సింగ్, సీనియర్ డీఈఎన్ కోఆర్డినేషన్ ముత్యాలనాయుడు, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ గోవిందరావు, మేడ్చల్ సూపరింటెండెంట్ లక్ష్మినారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వాజ్‌పేయినగర్ రైల్వేగేటును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

రైల్వే అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

రైల్వే చక్రబంధనం నుంచి విముక్తి కల్పిస్తాం : ఎంపీ

నేరేడ్‌మెట్ : మల్కాజిగిరి నియోజకవర్గం లోని రైల్వే గేట్ల చక్రబంధనం నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం వాజ్‌పేయినగర్, వినాయకనగర్, సఫిల్‌గూడ, గౌతంనగర్ ఈస్ట్ ఆనంద్‌బాగ్ తదితర రైల్వే గేట్లను రైల్వే అధికారులు, స్థానిక కార్పొరేటర్లతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా స్థానికులు రైల్వే గేట్లతో కలిగే ఇబ్బందులను ఎంపీ ఈటలకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ కేంద్ర ప్రభుత్వంనుంచి నిధులను కేటాయించి రైల్వే గేట్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, శ్రవణ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు భానుప్రకాశ్, డీఎన్ వెంకటేశ్, బాలలింగం, నర్సింహగౌడ్, వీకే మహేశ్, శ్రీనివాస్, గిరిధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి..

ఉప్పల్, జూలై 11 : ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి గురువారం ఎల్బీనగర్‌జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, తదితర పనుల కోసం నిధులు అందించాలని ఆమె కోరారు. డివిజన్‌లో అనేక సమస్యలు తిష్టవేశాయని, పరిష్కారానికి సహకరించాలని వివరించారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

ఉప్పల్‌లోని కేంద్రీయ విద్యాలయం-2 విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఉప్పల్, జూలై 11 : ఉప్పల్‌లోని కేంద్రీయ విద్యాలయం-2 విద్యార్థులకు గురువారం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, ట్రాఫిక్ చట్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ చట్టాలను గౌరవించాలని అన్నారు. రోడ్డు భద్రత, నియమ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు.. కన్నెత్తి చూడని అధికారులు

- అల్వాల్ సర్కిల్ పరిధిలో అనుమతుల్లేకుండానే సెల్లార్ల నిర్మాణం..

మల్కాజిగిరి, జూలై 11: అల్వాల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అల్వాల్ సర్కిల్ పరిధిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజా వాణిలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై గతంలో జోనల్ కమిషనర్ దృష్టికి ఫిర్యాదులు అందడంతో వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు. అయినప్పటికీ కొందరు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూనే ఉన్నారు. ప్రస్తుత అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొన్నింటికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తదుపరి చర్యలు తీసుకోకపోవడంతో జీహెచ్‌ఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతున్నది.

అల్వాల్ సర్కిల్ కానాజీగూడ డెయిరీఫామ్ రోడ్డులో అక్రమంగా నిర్మిస్తున్న భవనం

అనుమతుల్లేకుండా సెల్లార్ల నిర్మాణం

పలు భవనాల్లో సెల్లార్ల నిర్మాణానికి అనుమతులు లేనప్పటికీ కొందరు వాటిని నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కాగా అక్రమ నిర్మాణాల విషయమై టౌన్ ప్లానింగ్ అధికారిని వివరణ కోసం సంప్రదించగా ఎటువంటి సమాధానం చెప్పకపోవడం గమనార్హం. సదరు అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలి.

పలు ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతుల పూజలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కుటుంబసభ్యులతో ఆలయ కమిటీ సభ్యులు

నేరేడ్‌మెట్, జూలై 11: గౌతంనగర్ డివిజన్‌లోని సిద్ధి వినాయకుడిని, మల్కాజిగిరిలోని నల్లపోచమ్మ, నేరేడ్‌మెట్ డివిజన్‌లోని కాళభైరవిలోని కాళీమాతను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మమతారెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, నాయకులు మేకల రాముయాదవ్, వెంకన్న, జీకే హన్మంతరావు, చిన్నయాదవ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములగుట్ట అభివృద్ధికి సహకరించాలని వినతి

శామీర్‌పేట, జూలై 11 : లక్ష్మాపూర్‌లోని శ్రీరాములగుట్ట ఆలయ అభివృద్ధికి సహకరించాలని లక్ష్మాపూర్ గ్రామ నాయకుడు క్యాతం మధుకృష్ణ గురువారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని శ్రీరాములగుట్ట దేవాలయ స్థలం అటవీశాఖ ఆధీనంలో ఉన్నందున భూమిని గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమికి బదలాయించి దేవస్థానానికి భూమిని అప్పగించాలని కోరారు. ఎన్‌వోసీ త్వరగా వచ్చేటట్లు చూడాలని మంత్రిని కోరినట్లు మధుకృష్ణ తెలిపారు.

భూ కేటాయింపుపై మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న మధుకృష్ణ

న్యూఢిల్లీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ ఎడ్యుకేషన్ అవార్డుల ప్రదానోత్సవంలో ఉప్పల్‌లోని సెయింట్ మార్క్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఇషాక్ అహ్మద్(సమీర్) మాజీ క్రికెటర్ చేతన్‌శర్మ చేతులమీదుగా టాప్‌టెన్ పాఠశాలల కేటగిరీలో అవార్డును అందుకున్నారు. ఆయనతో పాటు శ్రీమతి నుజత్ జహాన్ 'బెస్ట్ హెడ్ మిస్ట్రెస్ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నారు.

కేటీఆర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్ నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో మేడ్చల్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, తదితరులు ఉన్నారు.

– మేడ్చల్, జూలై 11

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఉప్పల్, జూలై 11 : సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అన్నారు. గురువారం ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. దోమల వ్యాప్తి, తద్వారా సంక్రమించే వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈ చందన, సూపర్‌వైజర్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీసీ ఆంజనేయులు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జూలై 11 : విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ సత్యనగర్ ఫీడర్ పరిధిలో సత్యనగర్, శాంతినగర్, టైకలర్ అపార్ట్‌మెంట్స్, ఆదిత్య హాస్పిటల్ లేన్, నల్లపోచమ్మ టెంపుల్ లేన్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, విజయపురికాలనీ ఫీడర్ పరిధిలో విజయపురికాలనీ, శ్రీరామ్‌కాలనీ, సాయిబాబాకాలనీ, హెచ్ఎండీఏ లేఔట్, బొప్పన చెరువుగుడి లేన్,సృజన స్కూల్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, అదేవిధంగా 11 కేవీ గోఖలేనగర్ ఫీడర్‌లోని గోఖలేనగర్, కెన్యా గ్రాండ్ ప్రధాన రహదారి, ఇందిరానగర్, ప్రగతినగర్ కొంత ప్రాంతంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, 11 కేవీ ఎగ్‌వుడ్ ఫీడర్ పరిధిలో స్టేడియం రోడ్డు, ఐడీఏ మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

హబ్సిగూడలో..

మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఏఈ ఎన్.రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఐఎస్ఐ ఫీడర్ పరిధిలోని జేఎస్ఎన్‌కాలనీ, జీజీ కాలనీ, వివేకానందనగర్, రవీంద్రనగర్ రోడ్డు నంబర్ 6 నుంచి 27 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

యాద్గార్‌పల్లి ఫీడర్ పరిధిలో..

కీసర : మండలంలోని యాద్గార్‌పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మురళీకృష్ణ తెలిపారు. యాద్గార్‌పల్లి, యాద్గార్‌పల్లి క్రాస్ రోడ్,కీసర రోడ్డులో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామని అన్నారు.

మేడిపల్లిలో..

పీర్జాదిగూడ : మున్సిపల్ కార్పొరేషన్ పరధి మేడిపల్లి పీఅండ్‌టీ కాలనీ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 11 నుంచి మద్యాహ్నం 12,30 గంటల వరకు పీఅండ్ కాలనీ, మల్లికార్జున నగర్‌కాలనీలో విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు మేడిపల్లి విద్యుత్ ఏఈ హరినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

బీఏఎస్ఎల్పీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏఎస్ఎల్పీ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్ఎల్పీ మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 22లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.500 అపరాధ రుసుముతో 25వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ పీజీ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలి, కాలపరిమితి పూర్తైన వారికి వన్‌టైమ్ చాన్స్ అవకాశం కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 2000 సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును వచ్చే నెల 16 లోగా, రూ.500 అపరాధ రుసుముతో కలిపి 28లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఫార్మ్ డీ, ఆరేళ్ల ఫార్మ్‌డీ ఇన్‌స్టంట్ పరీక్షలను ఈ నెల 19 నుంచి, బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ రెండు, నాలుగు,ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 23 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఎల్ఎల్ఎం జవాబు పత్రాల నకలుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎల్ఎల్ఎం జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో పేపర్‌కు రూ. 1000 చెల్లించి వచ్చే నెల 9లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జనాభా నియంత్రణ ప్రాముఖ్యతను వివరించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

చర్లపల్లి, జూలై 11 : జనాభా నియంత్రణ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి పాల్గొని మాట్లాడారు. కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత, లింగ సమానత్వం, పేదరికం వంటి సమస్యలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు. జనాభా పెరుగుదల కారణంగా తలెత్తే ఇబ్బందులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించి వేదికపై పలు అంశాలను చర్చించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌నాయక్, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు సాయిజెన్ శేఖర్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పాల్గొన్న పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ రవీందర్‌నాయక్, జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి, తదితరులు

శ్రీరంగవరంలో అవగాహన ర్యాలీ

మేడ్చల్ రూరల్ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, యశోద నర్సింగ్ స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. జనాభా పెరుగుదలపై ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

శ్రీరంగవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, నర్సింగ్ స్కూల్ విద్యార్థులు

ఓబీసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌కు శుభాకాంక్షలు

రాష్ట్ర ఓబీసీ చైర్మన్‌గా నూతి శ్రీకాంత్ గౌడ్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రవిముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ తూంకుంట మున్సిపాలిటీ ప్రచార కమిటీ చైర్మన్ రాంచందర్‌యాదవ్ తదితరులు శ్రీకాంత్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

– శామీర్‌పేట, జూలై 11

IN THE COURT OF THE JUDGE FAMILY COURT AT WARANGAL

F.C.O.P.No. 557 of 2023

Between :
Arandkar Varun ...Petitioner
And
Smt. A. Himabindu @ Arpitha ...Respondent

To,
R) Smt. A. Himabindu @ Arpitha, W/o Varun, D/o Amaresh, Age: Major, Occu: Private Employee, R/o H.No. 13/199/29/1 V. Nageshwar Rao Nilayam, Plot No. 28 Madhusudhan Nagar, Malkajgiri, Medchal Malkajgiri District.

Please take the notice that the above named petitioner had filed the above F.C.O.P against you for grant of divorce under section 13 (i) (ia) of Hindu Marriage Act, which has been coming for your appearing since a long time, that you have been escaping to appear before this Hon'ble court by managing the concern people, as such now the above case is finally posted for your appearance on 02-08-2024 at 10.30 am before the above said court, as such you have to either in person or advocate failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
Sd/- R. SRIHARI SWAMY
V. LALITHA KUMARI
ADVOCATES -WARANGAL

మారుతినగర్ నూతన కార్యవర్గం

నేరేడ్‌మెట్, జూలై 11: మారుతినగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నికైంది. గురువారం మారుతినగర్ కమ్యూనిటీ హాల్‌లో కాలనీవాసుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. గౌరవాధ్యక్షుడిగా శంకర్ రాజ్, ప్రధాన కార్యదర్శిగా పంజాల హరి గౌడ్, కోశాధికారిగా ఉట్లపల్లి శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు.

నర్సింహారెడ్డి కళాశాలకు కేంద్ర ప్రభుత్వ నిధులు

మేడ్చల్, జూలై 11 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నుంచి నిధులు మంజూరయ్యాయి. సీఎస్ఈ విభాగం అధ్యాపకుడు డాక్టర్ పల్లెల దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి 'అవేర్‌నెస్ అండ్ ఎక్స్‌ప్లోరేషన్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ టూ ది రూరల్ స్కూల్స్' అనే అంశంపై సమర్పించిన పరిశోధన ప్రాజెక్టును ఆమోదించి, రూ.17,83,500 మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ అంశంపై అవగాహన కల్పిస్తూ పాఠశాల స్థాయిలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని డాక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు దిలీప్‌కుమార్‌ను కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, హెచ్‌వోడీలు రాములు, పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

దిలీప్‌రెడ్డిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్ నర్స